**తెల్లని ట్యూబ్‌లైట్ వెలుగులో... పాలరాతిలా నిగనిగలాడుతూ... నీటి మక్క పడినా జారిపోయేటంతటి నునుపుతో మెరిస్తోన్న ఏ అచ్ఛాదనా లేని మృదుల నగ్న శరీరం వైపు రెప్ప వెయ్యకుండా చూస్తున్నాడు అనిల్. రెప్పవేస్తే ఆ అద్భుతమైన సౌందర్యం మాయమై పోతుందేమోనన్నంత ఆర్తిగా.**

డబుల్‌కాట్‌పై వెల్లకిలా.... తెరిచిన పుస్తకంలా పడుకుని అతని అణువుణువులోనూ... కసినే... నరనరాన ఉద్రేకాన్ని కల్గిస్తూ అరమోడ్పు కన్నులతో అంగాంగంలోనూ కవ్వించే బిగి సడలని యవ్వనం తో ఆవశ్యనిస్తోంది మృదుల.

పసుపు చందనాల మేలి కలియిక అయిన బంగారు మేని ఛాయతో... నుదుటిపై అల్లరిగా కదలాడే రింగులు తిరిగిన మృదువైన జుత్తుతో... ఎప్పుడూ ఎదుటి మనిషిని చిత్తుచేసే కొంటెగా నవ్వే విశాల నయనాలతో... సొంపుగా ఉండే సంపంగి నాసికతో... సన్నగా అదురుతూ కసెక్కించే దొండపండు రంగు పెదాలతో శాపవశాత్తు భువికి దిగిన దేవకన్యలా... చేతన పొందిన శిల్ప సుందరిలా ఉంది మృదుల.

నిక్క నీలుగుతూ... బోర్లించిన కొబ్బరి చిప్పల్లాంటి బిగిసడలని స్తనద్వయం.. ఆ దిగువగా నునుపుగా నిగనిగలాడే పొట్ట... ఆ మధ్యగా రింగు లాంటి బొడ్డు... పిడికిట్లో ఇమిడి పోయేటంతటి సన్నని నడుము... ఆ దిగువగా కాస్త ఉబ్బిన కటి ప్రదేశం... 'కస్సు'న దిగబడాలన్పించే.. కంది పోయేంత సుకుమారంగా ఉన్న మన్మథ సామ్రాజ్య ప్రవేశ 'ద్వారం....' అక్కడి నుండి ఇరువైపులా క్రిందికి జారే... లేలేత అరటి బోదెల్లాంటి తొడలూ...

మృదుల అంగాంగాన్ని... కంటి చూపుతోనే కొలతలు వేస్తున్న అనిల్ శరీరం లోని రక్తం జెట్ వేగంతో ప్రవహిస్తూ... సలసల కాగిపోతూ... నరనరాన్ని పురితిప్పుతోంది. అతని శరీరంలోని ప్రతిభాగం గట్టిపడి ఆ అనుభవం కోసం సిద్ధంగా ఉరకలేస్తోంది.

ఒంటిపైన నూలుపోగైనా లేని అనిల్ కూడా... అలాగే బెడ్‌పై చేరాడు. పల్చని... లేత తమలపాకులాంటి ఆమె పాదాల దగ్గర నుండి మొదలు పెట్టి.. కోరికతో ఒకింత సిగ్గుతో అరమోడ్పులౌతున్న కనురెప్పల వరకూ అంగుళం... అంగుళం ముద్దులు పెట్టుకుంటూ పోయాడు. అతని ఈ చర్యకు మృదులలో కోరిక కట్ట తెగిన కడలిలా ఉవ్వెత్తున పొంగింది. అనిల్ వీపుమీద రెండు చేతులూ వేసి బిగియార కౌగిలించింది మృదుల. నఖశిఖ పర్యంతం ఆమె శరీరాన్ని తొక్కుతూ ఆమెపై ఉన్న అనిల్‌కు... ఆమె ఎద పొంగులు మృదువుగా గుచ్చుకుని గిలిగింతలు పెడుతుంటే... ఆమె పొత్తి కడుపు కింద వెచ్చదనం రక్తాన్ని మరిగిస్తోంది. ఆమె రెండు స్తనాల మధ్య లోయలో ముద్దుపెట్టుకుని... ఆ రెంటిపై చేతులు వేసి ఒక్కసారిగా నొక్కి వదిలాడు. అతని ఆ చర్యకు తమకంగా మూల్గి ఏవో తియ్యని లోకాలకు వెళ్ళిపోయింది మృదుల.

ఆమె కౌగిలిలోంచి మెల్లగా క్రిందకు జారి... అతని ఆ 'టికిలింగ్‌కు' మృదుల శరీరమంతా పూర్తిగా మత్తు ఆవరించి కేరింతలు కొట్టసాగింది. ఆమెకు ఇంకా ఏదో అయిపోవాలనుంది... ఏదో కావాల నుంది... వెర్రి ఆవేశంతో అనిల్‌ని జుత్త పట్టుకుని పైకి లాగి ఆర్తిగా అతన్ని అల్లుకుపోయింది. కాళ్ళు రెండూ అతని నడుంపై పెనవేసి అతన్ని తనలో కలిపేసుకోవాలని ఆరాట పడిపోసాగింది.

ఆమె పరిస్థితిని అర్థం చేసుకున్న అనిల్ ముందు నెమ్మదిగా 'ఆమెలో' చోటు చేసుకుని... 'పుట్టలోకి పాము సర్రున దిగిపోయినట్లుగా... 'కస్సు'న ఆమెలో కలిసిపోయాడు.

''అ...బ్బా...'' అప్రయత్నంగానే తియ్యటి మూలుగు వెలువడింది మృదుల నోటి వెంట. ఆ తరువాత తనపై కదులుతున్న అతనికి అనువుగా సర్దుకుని అతన్ని మరింతగా తనలో కలిపేసుకోవాలన్న ఆరాటంతో అతని నడుంపై చేతులుంచి తనలోకి అదుముకుంటోందామె.

మరింత ఉత్సాహంతో ఆమెపైన జెట్ వేగంతో కదులుతున్నాడు అనిల్.

★★ ★★ ★★

అంతవరకూ రాసిన కథను మరోసారి చదివి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని టైం చూసుకున్నాడు 'రసికరాజు.' టైం అర్ధరాత్రి పన్నెండు దాటింది. రాస్తున్న కథని క్లోజ్ చేసేసి సిగరెట్ తీసి వెలిగించాడు. డెస్క్ దగ్గరనుండి లేచి అటూ... ఇటూ పచార్లు చేస్తూ.. ఒక పక్క సిగరెట్ తగలెడ్తూ మరోపక్క మిగతా కథ ఎలా నడిపిస్తే బాగుంటుందా అని ఆలోచించసాగాడు.

'రసికరాజు' పూర్తిపేరు రాంబిర్లి కనక వెంకటప్పలరాజు. పత్రికలూ... పుస్తకాలు అన్ని రకాలైనవీ చదివీ... చదివీ విసుగెత్తి పోయిన కనక వెంకటప్పల రాజు ''అసలు కథలు మనమే ఎందుకు రాయకూడదు' అని ఆలోచించి... ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చి... ఒక శుభమూహుర్తాన కథలు రాయడం మొదలెట్టాశాడు. ఆ మొదలు పెట్టడం కూడా తెలివిగా 'మసాలా కథ'ల దగ్గర చుట్టాడు శ్రీకారం. ఈ రోజుల్లో అన్ని పత్రికలూ... తలో పేరుతో వేస్తున్నాయి 'మసాలాకథ'లని. పాఠకులు కూడా పైకి ఒక వేళ తిట్టుకున్న... కుర్రాడి దగ్గర నుండి ముసలాడి వరకూ పత్రికల్లో ముందు చదివేది 'మసాల కథలనే'. ఆ సంగతి బాగా తెలుసు కనక వెంకటప్పలరాజుకి. ఆ కథలయితేనే పేరు జనాల్లో బాగా పాపురవుతుంది. పేరనుకునే సరికి గుర్తొచ్చిందతనికి తన పేరు చాలా పొడవుగా, ఎట్రాక్టివ్‌గా లేదని. కథ ప్లాట్ కన్నా ముందు తన పేరు గురించి ఓ అరపెట్టె సిగరెట్లు ఎక్కువ తగలేసి ఓ రాత్రంతా ఆలోచించాడు. లాస్ట్ సిగరెట్ వెలిగిస్తున్నప్పుడు ఫ్లాష్‌లా వచ్చిందతనికి ఆలోచన. తన పేరులోనివే కొన్ని లక్షరాలు అటూ ఇటూ చేసి 'రసికరాజు' అని కలం పేరు పెట్టుకున్నాడు. తను రాసేవీ అలాంటి కథలే కాబట్టి నో ప్రాబ్లమ్.

అంతే... అక్కడ నుండి నిరవెవెల్లో... పుంఖాను పుంఖాలుగా కథలు రాసి పడెయ్యడం మొదలెట్టాడు రసికరాజు. అతను కథలు మొదలుపెట్టిన ముహూర్తమే బాగుందో— కలం పేరు పెట్టుకున్న ముహూర్తమే బాగుందో తెలీదు కాని... అతని కథలు చాలా పాపులర్ అవసాగాయి. మరింత విజృంభించాడు.

అయితే అతని కథల్లో చాలా టెక్నిక్ ఉంది. మొదటి నుండి చివరి వరకూ బూతు రాసేసి చివర్లో నీతి పెడతాడు. పెళ్ళయి భర్త సుఖం పొందలేని ఆడవాళ్లని కడు రమ్యంగా వర్ణిస్తాడు. టీనేజి అమ్మాయిలను చిత్రంగా 'ముగ్గు'లోకి లాగిస్తాడు. అలా, అలా, అంచెలంచెలుగా ఎదిగిపోయిన 'రసికరాజు' గమనించని విషయం ఒకటుంది. తన 'మితిమీరిన' కథలు తమకు పేరును డబ్బును తెచ్చిపెడుతున్నా... సమాజంపై అంతర్లీనంగా అంతో ఇంతో ప్రభావం చూపెడుతున్నాయనేది. ఇంకా గమనించని మరో విషయం గురించి తెలియాలంటే మరికొన్ని రోజులు ముందుకు దొర్లాలి మరి.

★★ ★★ ★★

ఆ రోజు సాయంత్రం 'రసికరాజు'కు నగరంలో చిన్న సన్మాన కార్యక్రమం ఉండటంతో ఆఫీసుకు పర్మిషన్ పెట్టి మధ్యాహ్నం ఇంటికి చేరుకున్నాడు. స్కూటర్‌ని వాకిట్లో పార్క్ చేసి.. మెట్లెక్కి ఇంటి తలుపు కొట్టబోతూ ఆగిపోయాడు 'రసికరాజు'. సరస శృంగార కథా రచనా విన్యాసాలలో మునిగి తేలుతున్న అతని మెదడుకు ఆ శబ్దాలు గ్రహించడానికి ఎక్కువ సమయమక్కరలేదు.

ఇంటి చుట్టూ తిరిగాడు. అన్ని కిటికీ తలుపులూ బిగించి ఉన్నాయి. బెడ్ రూం కిటికీ దగ్గరకు వచ్చి కిటికీకి చెవి ఆనించాడు. చుట్టూ కాంపౌండ్ వాల్ ఎత్తుగా ఉండడం వలన అతనెవరికీ కనబడడు.

''ఆహ్... అబ్బా... నెమ్మదిగా... ఊ... హాయ్ ''— పరవశంతో పలవరిస్తున్న మాటలు. తన

భార్య వోటివెంట. కళ్ళు గిర్రున తిరిగినట్లయింది. బుర్రపాడయి పోయింది 'రసికరాజుకి' అతనే మాత్రం ఊహించని సన్నివేశమది.

"గట్టిగా నలిపెయ్యకు... కందిపోతాయ్... ఆ... అబ్బా..." ఆదేపీవో అతనూ హించుకోగలడు.

"హాయ్... అబ్బా... జోరుగా... ఇంకా జోరుగా... ఇదిగో మధ్యలో గిలిగింతలు పెట్టకు. కలిపిపో... ఇంకా... ఇంకా పూర్తిగా... ఊ... హాయ్... అలాగే..." ఉద్రేకంతో కూడిన అరుపులు.. తమకంతో కూడిన పలవరింతలూ".

వినలేక పోతున్నాడు 'రసికరాజు.' ఉద్రేకంగా గబగబా వెళ్ళి ముందు తలుపు దబదబా బాదడం మొదలెట్టాడు. రెడ్ హేండెడ్‌గా పట్టుకుని భార్యను చిదకదన్నాలని... వీలైతే ఇంట్లోంచే గెంటెయ్యాలని ఉంది అతనికి.

అయిదు నిముషాలకు తలుపు తీసింది అతని భార్య సుమతి. జుత్తు రేగిపోయి ఉంది. కళ్ళు మత్తుగా ఎర్రబారి ఉన్నాయి.

"ఏడి? వాడెక్కడ?" భార్యను నమిలేసిలా చూస్తూ గర్జించాడు రసికరాజు.

"ఎవరు?!" ఆశ్చర్యంగా అడిగింది సుమతి.

"ఇంత సేపూ నీ శరీరం అణువణువునూ అనుభవించి... నిన్ను సుఖాల్లో ముంచి తేల్చినవాడు..." అంటూ ఆమెను పక్కకు నెట్టి ఇల్లంతా కలయ తిరిగాడు ఆ అవతలి వ్యక్తి కోసం. ఎవరూ కనబడలేదు.

"ఏం... పంపించేసావా?" చింత నిప్పుల్లా



ఉన్నాయి 'రసికరాజు' కళ్ళు.

"మీరేం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు?" అయోమయంగా అంది సుమతి.

"నటించకే... ఇంత సేపూ కిటికి ప్రక్కన నిల్చుని... రాసలీలలోని నీ నిట్టూర్పులూ... పలవరింతలూ విన్నాను. చెప్పు: ఎవడు వాడు? ఎన్నాళ్ళు బట్టి ఈ భాగోతం?"

సుమతి ఏం మాట్లాడలేదు.

"ఈ వేళ నేను త్వరగా రాబట్టి దొరికావు. లేకుంటే ఇంకెన్నాళ్ళు సాగేదో.." చిందులేస్తున్న భర్త వైపు చూస్తూ.

"నా వెంటరండి" అని బెడ్ రూం వైపు నడిచింది సుమంతి. అనుసరించాడు 'రసికరాజు'.

బెడ్ రూంలోని టేప్ రికార్డ్‌ని ఆన్ చేసింది సుమతి. రెండు నిముషాల అనంతరం అందులోంచి సుమతి గొంతు. ఇందాక తను కిటికీ పక్కనుండి విన్నదీనే.

"ఓహో... ఆ అనుభవాన్ని టేప్ కూడా చేసుకున్నావన్న మాట" వెటకారంగా అన్నాడు 'రసికరాజు'

చిర్రెత్తుకొచ్చింది సుమతకి— "మిష్టర్ రాంబిల్లి కనక వెంకటప్పల రాజూ! నీ కళ్ళు తెరిపించాలని నేనొక్క దాన్నే కూర్చుని టేప్ చేసానీ మాటలూ.... శబ్దాలూ... నన్మానం యావతో ఈ వేళ ముందొస్తావని తెలుసు. అందుకే ఆడానీ నాటకం. అయినా వీరవెల్లో సరస శృంగార కథలు రాసే ఓ రచయిత 'రసికరాజు' గారూ... నాకు తెలీకడుగుతాను. మీ కథలో ఆడమగ పాత్రలు పక్కింటి వాళ్ళతోనూ... ఎదురింటి కాలేజీ కుర్రాళ్ళతోనూ మన్మథ సామ్రాజ్యాలలో మునిగి తేలితే తప్పులేదు. కాని మీరు రాసిన కథలను పదేపదే చదివిన మీ భార్య మరొకడితో కులికితే తప్పా?.... ఆగండి! కథవేరు జీవితం వేరు అని సమర్థించుకుంటారు మీరు. కాని కథలను చాల మంది జీవితాలకు అన్వయించుకుంటారు. కథే జీవితం... జీవితమే కథ... కథను చదివి స్పదించే ఎన్నో మనసులుంటాయి. అది మీకు తెలీదు. తెలియ చెప్పడానికే నేనీ నాటకమాడాను. దేనికయినా ఓ హద్దుంటుంది. సరసం... శృంగారం జీవితంలో ఒక భాగమే కాని... అవే జీవితం కావు. మరచిపోకండి..." అని విసురుగా వంటగదిలోకి నడిచింది సుమతి.

తన రచనల పట్ల తన భార్యకే ఇంతమంట ఉందని ఊహించని 'రసికరాజు' గుడ్లప్పగించి చూస్తుండిపోయామె వెళ్ళినవేపు. ఆ తర్వాత ఆ భార్యభర్తలిద్దరూ ఎలా రాజీకి వచ్చారన్నది మనకనవసరం కాని... ఇప్పుడు రాంబిల్లి కనక వెంకటప్పలరాజు కలం పేరు 'రసికరాజు' కాదు 'రాగవాహిని'

## అద్భుత ప్రపంచం

# పదివేల ఉత్తరాల పడుచు

అత్యవసరం అయినా ఉత్తరాలు రాయటానికి బద్దకించే వారు కొందరైతే, సరదాకి ఉత్తరాలు రాసే వారు మరికొందరు. తమకి ఇష్టమైన సినీతారలకి బూతులతో ఉత్తరాలు రాయటం దగ్గర్నించి, పదికాలాలపాటు పదిలంగా దాచుకోదగిన జీవన సారాన్ని నిక్షిప్తం చేసుకునే ఉత్తరాల వరకు రకరకాలుగా ఉంటాయి లేఖలు.

మనుషులకి ఉత్తరాలు రావటం సహజం, కానీ ఒక కుక్కకి నెలకి పదివేల ఉత్తరాలు రావటం నిజంగా చిత్రమే. ఆ కుక్క పేరు వుడ్‌రో.సైమన్. టి.వి.లో, పిల్లల ముఖంలో ఈ కుక్క హీరో. రకరకాల ట్రిక్స్ చెయ్యటంతో ఈ కుక్క ఘటికురాలు. తన వింత చేష్టలతో, హావ భావాలతో ఈ కుక్క లక్షలాది ప్రేక్షకుల్ని చిన్నా పెద్దా బేధం లేకుండా ఆకట్టుకుంటోంది.

గుయానాలో అంతకు ముందు మేరీ ఆదివాసులకి దగ్గరగా వుండే పోస్టాఫీసు నడిపేది. అక్కడి ఆదివాసులు జంతువులే కాక మనుషుల తలలు కూడా అవలీలగా నరకటంలో ప్రసిద్దిలు. అంతేకాక వాళ్లల్లో వాళ్ళకి ఎన్నో విరోధాలు. మేరి వుండే పోస్టాఫీసు పరిసరాల్లోనే ఆ ప్రాంతపు ఏకైక న్యాయస్థానం వుంది. న్యాయస్థానం విధించే శిక్ష పట్ల తృప్తిలేక ఒకరోజు ఒక ఆదివాసి తన బావని



అభిమానుల దగ్గర నుంచి ఈ శునకానికి వచ్చే ఉత్తరాలకి ఎప్పటికప్పుడు అందుకుని జవాబులు రాయటానికి మేరి అనే ఆవిడని నియమించారు. వుడ్ రోకి ఉత్తరం వస్తే చాలు తిరుగు టపాలో జవాబు రావటం ఖాయం. అంతేకాదు ఆ ఉత్తరంతో ఈ కుక్క కాలి ముద్రలో, లేక మొత్తం దివ్య సుందర దర్శనం ఇచ్చే ఫోటో వుంటుంది. ఏమీ లేకుండా ఉత్తరాలు రాసే వేలాది మందికి మేరీ ద్వారం అందే వుడ్‌రో లేఖ గొప్ప ఆకర్షణ. ప్రతి వారం ఉత్తరాలే కాదు వుడ్‌రోకు ఎన్నో బహుమతులు పార్టీలకి ఆహ్వానాలు కూడా. ఒక కుక్కకి ఇన్ని వేల మంది అభిమానులు ఉండటమే విచిత్రం అయితే యీ కుక్కని సంరక్షించే మేరి గతం మరింత విచిత్రం.

చంపుదామని వచ్చాడు. కోర్టుకి పోస్టాఫీసుకి పెద్దగా తేడా తెలియని ఆ పెద్ద మనిషి మేరీ తలుపు తట్టాడు. తలుపు తీసిన మేరి అదిరిపోయింది. ఎందుకంటే ఆ వచ్చిన ఆదివాసి ఒంటి మీద నూలు పోగులేదు. చావు తప్పినా మేరికి చాలా రోజుల వరకు గుండెదడ తగ్గలేదు. అప్పటి ఆదిమ జీవితంకన్నా శునకమైనా వుడ్‌రో సంరక్షణ ఎన్నో రెట్లు నయమంటోంది. నిజంకూడా అంతేగా. తలలు నరికే వాళ్ల మధ్య జీవితం వున్నా కుక్కతో సహచర్యం తద్వారా కొన్నివేల ఉత్తరాల ఫేన్ బయిల్ మెరుగేగా.

—రావు